GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 సంచిక : 65 ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ గురువారం 07-11-2024 పేజీలు : 3



## బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి

**టీ మీడియా ,నవంబర్ 6 ,చిన్నచింతకుంట :**శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి దర్శనానికి ఈ నెల 11వ తేదీ సోమవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా జాతర వద్ద ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులతో కలిసి హెలిప్యాడ్ కోసం స్థలాన్ని పరిశీలించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, ఆలయ చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ఆలయ ఈవో మధునేశ్వర్ రెడ్డి ఆలయ సిబ్బంది అధికారులుపాల్గొన్నారు.

# మరాఠా పీఠం ఎవరిది..?



**-ఇండియా బ్లాక్, మహాయుతి పోటాపోటీ**

**-శివసేన, ఎన్‌సిపి చీలికలుప్రభావం**

**-కలవరపరుస్తున్నరైతుల ఆందోళనలు**

**టీ మీడియా, నవంబర్ 6, ముంబయి :** దేశంలోని ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా మహారాష్ట్రలో శాసనసభ ఎన్నికల సమరం సాగబోతోంది. ఈ ఎన్నికలలో ఆరు కీలక పార్టీలు తలపడుతున్నాయి. వీటిలో కాంగ్రెస్, బిజెపి జాతీయ పార్టీలు కాగా శివసేన, శివసేన (యుబిటి), ఎన్‌సిపి, ఎన్‌సిపి (శరద్ పవార్) ప్రాంతీయ పార్టీలు. అధికారంలో ఉన్న మహాయుతిలో బిజెపి 152, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 78, అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్‌సిపి 52 స్థానాలలో అభ్యర్థులను నిలిపాయి. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవిడి)లో కాంగ్రెస్ 102, సేన (యుబిటి) 96, ఎన్‌సిపి(ఎస్‌పి) 87 స్థానాలకు పోటీ చేస్తున్నాయి. ఈ రెండు శిబిరాలూ తమ మిత్రపక్షాలైన చిన్న చిన్న పార్టీలకు కొన్ని స్థానాలను వదిలేశాయి. ప్రస్తుతానికి ఇరు పక్షాల పరిస్థితి నువ్వానేనా అన్నట్టుగా ఉందని రాజకీయ విశ్లేషకుడు అభరు దేశ్‌పాండే చెప్పారు.లోక్‌సభ ఎన్నికలలో ఎంవిడికి అధిక స్థానాలు వచ్చినప్పటికీ రెండు కూటములకు వచ్చిన ఓట్ల శాతంలో తేడా స్వల్పమేనని అభరు తెలిపారు. మజ్లిస్, ప్రహార్ జనశక్తి పార్టీ (పిజెపి), వంచిత్ బహుజన్ అఘాడీ (విబిఎ), మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్‌ఎస్) వంటి పార్టీలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అవకాశాలు లేకపోలేదు. రాజ్ థాకరే నాయకత్వంలోని ఎంఎన్‌ఎస్ మహిమ్‌లో సేన (యుబిటి) ఓట్లకు, నాసిక్‌లో మహాయుతికి నష్టం చేకూర్చవచ్చునని దేశ్‌పాండే అంచనా. హిందూత్వ సంస్థల వేదికగా ఉన్న హిందూ సకాల్ సమాజ్ పలు ప్రాంతాలలో ర్యాలీలు నిర్వహిస్తోంది. ఈ సంస్థ కూడా ఎన్నికల ఫలితాలపై కొంతమేర ప్రభావం చూపే అవకాశం ఉంది.మహారాష్ట్రలో ఆరు ప్రాంతాలు, 36 జిల్లాలు ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం శాసనసభ స్థానాలు 288. ఏ ఒక్క పార్టీకీ రాష్ట్రవ్యాప్తంగా మద్దతు లేదు. ఒక్కో పార్టీకి ఒక్కో ప్రాంతంలో బలం ఉంది. ఈ ఎన్నికలలో పలు అంశాలు ప్రభావం చూపబోతున్నాయి. మరాఠాలు %-% ఒబిసిల మధ్య వివాదం, ఉల్లి రైతుల డిమాండ్లు, చెరకు పండించే

మిగతా 3లో..

# ‘పీఎం-విద్యాలక్ష్మి’కి కేంద్ర కేబినెట్ ఆమోదం



**టీ మీడియా, నవంబర్ 6,న్యూ ఢిల్లీ :** విద్యార్థులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. పీఎం-విద్యాలక్ష్మి పథకానికి కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన నేడు జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పీఎం-విద్యాలక్ష్మి పథకం ద్వారా దేశవ్యాప్తంగా 860 విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో రూ.7.50 లక్షల వరకు రుణం లభించనుంది. రుణంలో 75 శాతం వరకు బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వనుంది.క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడిస్తూ.. ఎఫ్‌సీఐలో మూలధన అవసరాలకు రూ.10,700 కోట్లను కేటాయించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. ఇక పీఎం విద్యాలక్ష్మి పథకం ద్వారా ఏటా 22లక్షల మందికి పైగా ప్రతిభావంతులైన విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. ఇది సరళమైన, పారదర్శకమైన స్టూడెంట్ ఫ్రెండ్లీ ప్రక్రియ అని మంత్రి తెలిపారు. రూ.8లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారికి ఈ పథకం వర్తింపజేయనున్నారు. రూ.10లక్షల వరకు రుణాలపై రూ.3శాతం వడ్డీరాయతీ కల్పించనున్నారు.

# భూమి కబ్జా చేస్తే ... 10 ఏళ్లు శిక్ష..

**-ఏపీ కేబినెట్‌లో కీలక నిర్ణయాలు**



**టీ మీడియా, నవంబర్ 6, అమరావతి :**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ముఖ్యంగా ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ ముసాయిదా బిల్లుకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆమోదం తెలిపింది.మంత్రివర్గ భేటీ అనంతరం.. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియా సమావేశంలో వెల్లడించారు. వైసీపీ పాలనలో గత ఐదేళ్ల కాలంలో ఏపీలో భూ ఆక్రమణలు ఎక్కువగా జరిగాయన్న మంత్రి పార్థసారథి..ఈ నేపథ్యంలోనే ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 1982 ను రిపీల్ చేసి కొత్త చట్టం తీసుకు రావడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు.పాత చట్టం నగరీకరణ చెందుతున్న ప్రాంతాలకే పరిమితమై ఉండేదన్న మంత్రి.. శిక్షలు కూడా తక్కువగా ఉండేవన్నారు. ఐదేళ్ల నుంచి ఆరేళ్ల జైలు శిక్ష మాత్రమే ఉండేదన్న మంత్రి.. కొత్తగా తీసుకు రానున్న చట్టం ప్రకారం భూ ఆక్రమణలు, కబ్జాలకు పాల్పడితే 10 నుంచీ 14 సంవత్సరాల జైలు పడుతుందని హెచ్చరించారు. కొత్త చట్టం అమలుకు ప్రత్యేక కోర్టులు కూడా వస్తాయన్నారు. మంత్రివర్గ సమావేశంలో ఏపీ డ్రోన్ పాలసీకి ఆమోదం తెలిపినట్లు మంత్రి వెల్లడించారు రూ.1000 కోట్ల పెట్టుబడుల సాధనే లక్ష్యంగా పాలసీ రూపొందించినట్లు చెప్పారు. డ్రోన్ రంగంలో 40 వేల ఉద్యోగాల కల్పన, రూ.3 వేల కోట్ల రాబడే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.ప్రపంచ డ్రోన్ డెస్టినేషన్‌గా ఆంధ్రప్రదేశ్.. డ్రోన్ హబ్‌గా ఓర్వకల్లును తీర్చిదిద్దుతామన్న మంత్రి పార్థసారథి.. ఇందులో భాగంగా 300 ఎకరాల్లో డ్రోన్ తయారీ, టెస్టింగ్, ఆర్‌అండ్‌డీ ఫెసిలిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే 25 వేల మందికి డ్రోన్ పైలట్లుగా శిక్షణ అందిస్తామని వివరించారు. రాష్ట్రంలో 20 రిమోట్ పైలట్ ట్రైనింగ్ కేంద్రాలు, 50 డ్రోన్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామని.. డ్రోన్ రంగంలో పరిశోధన చేసే విద్యాసంస్థలకు రూ.20 లక్షల ప్రోత్సాహం అందించనున్నట్లు వెల్లడించారు.మరోవైపు ఏపీ జీఎస్టీ 2024 చట్ట సవరణ, 2014-18 మధ్య నీరు, చెట్టు పెండింగ్ బకాయిల చెల్లింపునకు కూడా ఏపీ కేబినెట్ పచ్చజెండా ఊపింది. అలాగే ఎక్సైజ్ చట్ట సవరణ ముసాయిదాకు ఆమోదం తెలిపారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ లక్ష్యాల సాధనకు, పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు కూడా ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతి పరిధిని పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. సీఆర్డీఏ పరిధిని 8,352 చదరపు కిలోమీటర్లకు విస్తరిస్తూ.. పల్నాడు, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నుంచి 154 గ్రామాలను సీఆర్‌డీఏ పరిధిలోకి తెస్తూ కేబినెట్ నిర్ణయించింది. అలాగే జ్యుడిషియల్ అధికారుల రిటైర్‌మెంట్ వయసును 61కి పెంచే ప్రతిపాదనకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.

# సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం



**-ఆమాత్యుల చేతుల మీదుగా శ్రీకారం**

**-ప్రతి ఇంటికి సర్వేయర్లు**

**టి మీడియా, నవంబరు 6,హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. వివిధ జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు సర్వేను ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సామాజిక, ఆర్థిక వివరాలను సేకరిస్తున్నారు. ఉన్న ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో వివరాలు సేకరిస్తున్నారు. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి, ఉద్యోగ వివరాలను తీసుకుంటున్నారు.కుటుంబంలో ఎవరైనా విదేశాలకు లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్తే ఏ కారణంతో వెళ్లారనేది కూడా చెప్పాలి. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతున్నారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తున్నారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించారు.

### ప్రజలు సహకరించాలి: మంత్రి శ్రీధర్‌బాబు

రంగారెడ్డి జిల్లా శంకరపల్లిలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. విద్య, ఉపాధి, సామాజిక, రాజకీయ ఆర్థిక ప్రణాళికల కోసం సర్వే చేపట్టినట్లు తెలిపారు. రేషన్‌కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు పోతాయని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. దీని వల్ల ఎలాంటి కార్డులు పోవని స్పష్టం చేశారు. ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలని శ్రీధర్‌బాబు కోరారు.

### ఎలాంటి పత్రాలు స్వీకరించరు: మంత్రి పొన్నం

జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో సామాజిక , ఆర్థిక, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను మంత్రి పొన్నం లాంచనంగా ప్రారంభించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. అలాగే ఎన్యుమరేటర్ లకి ఇంటింటి కుటుంబ సర్వే కిట్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఇంటింటి సర్వే పేరుతో మహత్తర కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ప్రజల సహకారం ఉంటే కార్యక్రమాలు విజయవంతమవుతాయని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చి సహకరించాల్ననారు. అందరి సలహాల మేరకు ప్రశ్నలు రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇంటింటి సర్వేతో రాష్ట్రం రోల్‌మోడల్‌గా మారబోతుందని చెప్పారు. సర్వే సమయంలో ఎలాంటి పత్రాలు స్వీకరించరన్నారు.

# ట్రంప్ కే అమెరికన్ల పట్టం



**టి మీడియా, నవంబరు 6,ఢిల్లీ:**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు.. అధ్యక్ష పదవికి అవసరమైన 270 ఎలక్ట్రోరల్ ఓట్ల కంటే ఆయన అధికంగా సాధించారు.. దీంతో ఆయన అమెరికాకు రెండో సారి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం . ప్రస్తుతం 277 ఎలక్టోరల్ ఓట్లు ఆయనకు లభించాయి.. కమలా హ్యారీస్ 214 ఓట్లు మాత్రమే సాధించగలిగారు.కాగా, ఈ ఎన్నికల్లో గెలిచి అమెరికాకు తొలి మహిళా అధ్యక్షురాలిగా చరిత్ర సృష్టించాలని భావించిన కమలా హ్యారిస్ మరోసారి తుది ఫలితాలతో డీలా పడ్డారు. విజయంపై పూర్తి ధీమాతో ముందస్తుగా ఏర్పాటు చేసిన స్పీచ్ ను ఆమె క్యాన్సిల్ చేసుకున్నారు. వాషింగ్టన్ డీసీలోని హెూవార్డ్ యూనివర్సిటీలో కమలా హ్యారిస్ మంగళవారం రాత్రి వాచ్ పార్టీ ఏర్పాటు చేయగా.. ఆమె మద్దతుదారులు పెద్ద సంఖ్యలో ఈ పార్టీకి వచ్చారు. కానీ, కమలా హ్యారిస్ వెనుకంజలో ఉండడంతో హారీస్ మద్దతుదారులు కన్నీళ్లతో ఇళ్లకు వెళ్లిపోయారు. హెూవార్డ్ విశ్వ విద్యాలయం నుంచి కమల సపోర్టర్స్ విచారంగా బయటకు వస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కమలా హారీస్ ఇప్పటి వరకు 214ఎలక్టోరల్ సీట్లను దక్కించుకుంది.

# గోదావరిలో దూకిన కుటుంబం

**-తండ్రీకూతుళ్ల గల్లంతు**



**టి మీడియా, నవంబరు 6,బాసర :**అప్పులు పెరిగి, వ్యాపారంలో నష్టాలు రావడం, అప్పు ఇచ్చిన వాళ్ల వేధింపులు భరించలేక ఓ కుటుంబం గోదావరి నదిలో దూకింది. బాసర పుణ్యక్షేత్రంలో నదీ స్నానం కోసమని దిగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. స్థానికులు గమనించి స్పందించేలోగా తండ్రీకూతుళ్లు నీళ్లలో గల్లంతయ్యారు. తల్లిని మాత్రం కాపాడి ఒడ్డుకు చేర్చారు.బాసరలో బుధవారం ఉదయం చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాల్కల్ రోడ్ లో ఉప్పలించి వేణు, అతడి భార్య అనురాధ, కూతురు పూర్ణిమ ఉంటున్నారు. వేణు స్థానికంగా చిరు వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వ్యాపారం కోసం గంజ్ మార్కెట్ లోని వ్యాపారస్తులు రోషన్, వికాస్ ల దగ్గర వేణు రూ.3 లక్షలు అప్పు చేశాడు. ఈ మొత్తానికి వడ్డీ, చక్రవడ్డీ కట్టాలంటూ రోషన్, వికాస్ లు వేధింపులకు దిగారు. డబ్బులు చెల్లించకపోతే మనుషులను పంపించి వేణు భార్య, కూతురులను వివస్త్రలను చేస్తామని బెదిరించారు.ఓవైపు వ్యాపారం అనుకున్నంత బాగా జరగకపోవడం, మరోవైపు వీరి వేధింపులు.. ఈ క్రమంలో వేణు మనస్తాపానికి గురయ్యాడు. భార్యాబిడ్డలతో కలిసి ఆత్మహత్యే శరణ్యమని నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా ఇవాళ ఉదయం బాసర చేరుకుని గోదావరిలో దూకారు. కాగా, స్థానికులు రక్షించడంతో ప్రాణాలతో బయటపడ్డ అనురాధ అప్పుల వాళ్ల వేధింపులను బయటపెట్టింది. ఆమె ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# హైవే విస్తరణకు బ్లాస్టింగ్..

**టి మీడియా, నవంబరు 6,ఏఎస్ఆర్ జిల్లా :** విజయవాడ – జగదల్పూర్ 326 జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ పనుల్లో భాగంగా సదరు గుత్తేదారుడు రహదారికి అడ్డంగా ఉన్న బండ రాళ్ళను పగులగొట్టేందుకు బ్లాస్టింగ్ చేస్తున్నారు. ఈ బ్లాస్టింగ్ తో మన్యంలో బాంబుల మోత మారుమ్రోగింది. వివరాల్లోకి వెళితే భద్రాచలం నుండి చిడుమూరు వరకు సుమారు 58 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. జాతీయ రహదారి విస్తరణలో అక్కడక్కడ రహదారికి అడ్డంగా పెద్ద పెద్ద బండ రాళ్ళు అడ్డు వస్తున్నాయి. ఈ బండరాళ్ళను అడ్డు తొలగించేందకు సదరు గుత్తేదారుడు ఏకంగా ఏజెన్సీలో బ్లాస్టింగ్‌లు చేయడం ఇప్పుడు చర్చాంశనీయంగా మారింది.

అసలే మన్యం.. ఒక పక్క మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో ఈ బ్లాస్టింగ్ మోతలు విన్న మన్యం వాసులు ఒక్కసారిగా భయాందోళనకు గురైనట్లు తెలుస్తోంది. చింతూరు – భద్రాచలం ప్రధాన రహదారిలో బోడ్డుగూడెం – ఏడుగుర్రాలపల్లి గ్రామాల మధ్యలో జాతీయ రహదారి విస్తరణ



పనులకు అడ్డంగా ఉన్న అతి పెద్ద రాతి బండలను బద్దలు కొట్టడానికి రహదారి పనులు నిర్వహించే గుత్తేదారుడు బ్లాస్టింగ్ చేసిన విషయం బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జాతీయ రహదారిలో మధ్యాహ్నం తరువాత 3 నుండి 3.30 గంటల సమయంలో ఈ బ్లాస్టింగ్ చేసినట్లు ప్రత్యేక్ష సాక్షులు పేర్కొన్నారు. పెద్ద బండ రాళ్ళను తొలగించే క్రమంలో బ్లాస్టింగ్ చేసే సమయంలో సుమారు 30 నిమిషాల పాటు భద్రాచలం నుండి చింతూరు వైపు వచ్చే వాహనాలను, చింతూరు నుండి భద్రాచలం వైపు వెళ్ళే వాహనాలను సదరు నిర్వాహకులే నిలిపివేసి బ్లాస్టింగ్ చేసినట్లు వాహనదారులు, ప్రయాణికులు తెలిపారు. ఏడుగుర్రాలపల్లి – బోడ్డుగూడెం గ్రామాల మధ్య మొత్తం అటవీ ప్రాంతం కావడంతో ఈ ప్రాంతం మావోయిస్టుల ప్రభావిత ప్రాంతం కావడంతో ఏ ఒక్క అధికారి బ్లాస్టింగ్ సమయంలో అక్కడ లేకపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యామని వాపోయారు. జాతీయ విస్తరణ పనులు నిర్వహించేటప్పుడు కానీ, బ్లాస్టింగ్ చేసే సమయంలో కానీ ఏ ఒక్క అధికారి పనులను పర్యవేక్షించిన దాఖలాలు కనిపించడం లేదనే ఆరోపణలు సైతం సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై జాతీయ రహదారి కాకినాడ డివిజన్ సహాయ ఇంజనీర్ చక్రవర్తిని వివరణ కోరగా.. బ్లాస్టింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా అధికారులు ఉండాలని అనుమతులు సైతం ఉండాలన్నారు.

# ప్రత్యేక హోదాను పునరుద్ధరించాలి

## -తీర్మానాన్ని ఆమోదించిన అసెంబ్లీ

**టీ మీడియా, నవంబర్ 6, జమ్మూ అండ్ కాశ్మీర్ :** బిజెపి ప్రభుత్వం 2019 ఆగస్టు 5వ తేదీన రాష్ట్ర ప్రత్యేక హోదాను రద్దుచేసింది. 370 అధికరణ రద్దుతో దాదాపు పదేళ్లకుపైగా జమ్మూకాశ్మీర్ రాష్ట్రం రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజనకు గురైంది. అయితే తాజాగా ఎన్నికైన ప్రభుత్వం మళ్లీ ప్రత్యేక హోదా పునరుద్ధరణకు పూనుకుంది. బుధవారం జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక హోదాను పునరుద్ధరించాలని కోరుతూ ప్రవేశపెట్టిన చారిత్రాత్మక తీర్మానాన్ని అసెంబ్లీ ఆమోదించింది. ఈ తీర్మానాన్ని ఉపముఖ్యమంత్రి సురీందర్ చౌదరి ప్రవేశపెట్టారు. అయితే ఈ తీర్మానాన్ని బిజెపి సభ్యులు వ్యతిరేకించారు. అయినప్పటికీ మెజార్టీ సభ్యులు ప్రత్యేక హోదా తీర్మానానికి ఆమోదం తెలిపారు. కాగా, అసెంబ్లీలో డిప్యూటీ సిఎం సురీందర్ చౌదరి ప్రత్యేక హోదా తీర్మానం ప్రవేశపెట్టబోయే ముందు మాట్లాడుతూ.. 'జమ్మూకాశ్మీర్ ప్రజల గుర్తింపు, సంస్కృతి హక్కులను పరిరక్షించే ప్రత్యేక హోదా రాజ్యాంగ హామీల ప్రాముఖ్యతను శాసనసభ పునరుద్ఘాటిస్తుంది. ప్రత్యేకహోదా తొలగింపుపై ఆందోళన వ్యక్తం చేస్తుంది. రాష్ట్ర ప్రత్యేక హోదా, రాజ్యాంగ హామీలను పునరుద్ధరించడానికి, రాజ్యాంగ యంత్రాలను రూపొందించడానికి జమ్మూ కాశ్మీర్ ప్రజల మద్దతుతో ఎన్నికైన ప్రతినిధులతో చర్చలు ప్రారంభించాలని ఈ అసెంబ్లీ భారత ప్రభుత్వాన్ని కోరింది. పునరుద్ధరణకు సంబంధించిన ఏదైనా ప్రక్రియ జాతీయ ఐక్యతను, జమ్మూకాశ్మీర్ ప్రజల న్యాయబద్ధమైన ఆకాంక్షలను రెండింటినీ కాపాడుతుంది' అని ఆయన అన్నారు. ప్రత్యేక హోదా తీర్మానానికి స్వతంత్ర ఎమ్మెల్యేలు షేక్ ఖుర్షీద్, షబీర్ కుల్లారు, పీపుల్స్ కాన్ఫరెన్స్ (పిసి) చీఫ్ సజాద్ లోన్, పిడిపి శాసనసభ్యులు మద్దతు ఇచ్చారు. బిజెపి నేత శర్మ నేతృత్వంలోని నేతలు ఈ తీర్మానానికి అభ్యంతరం తెలిపారు. నోటీసు లేకుండా తీర్మానాన్ని ప్రవేశపెట్టారని వారు వాదించారు.



# కురుమూర్తి స్వామికి నేతన్న పట్టు వస్త్రాలు

**టీ మీడియా ,నవంబర్ 6 ,ఆత్మకూరు:** శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు అమర్ చింత చేనేత కార్మికులు గత ఎన్నో ఏళుగా స్వామివారికి పట్టు వస్త్రాలు తయారుచేసి ఇవ్వడం ఆనవాయితీ. ఈ పట్టు వస్త్రాలు అలంకారోత్సవం రోజు అమరచింతలో శ్రీ భక్త మార్కండేయ దేవాలయం నుండి మేళ్ల తాళాలతో భాజభజంత్రులతో ఆత్మకూర్ ఎస్బిఐ బ్యాంకు వరకు వచ్చి అక్కడి నుండి ఆభరణాలతో పాటు పట్టు వస్త్రాలు కూడా కాంచన గుహలో కొలువుతీరిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిరూపమైన శ్రీ కురుమూర్తి స్వామి వారికి సమర్పించడం జరుగుతుంది. పద్మశాలి కులస్తులు ప్రతి ఏడాది నియమ నిష్టలతో భక్తిశ్రద్ధలతో స్వామివారి పట్టు వస్త్రాలను తయారుచేస్తారు. స్వామివారి పట్టు వస్త్రాల తయారీని రాష్ట్ర నాయకులు శాఖ బాల నారాయణ తిలకించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ లచ్చన్న మాజీ ఎంపీటీసీ మీర్వరాజు పేట శేఖర్ యంగలి రాజు తో సహా పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.



# మిత్రుడు ట్రంప్‌కు శుభాకాంక్షలు

## -ప్రధాని మోదీ విషెస్..



**టి మీడియా, నవంబరు 6,ఢిల్లీ:**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ట్రంప్ చరిత్రాత్మక విజయం సాధించారని %శ% లో ట్విట్ చేశారు. తమ మైత్రి వల్ల భారత్–అమెరికా బంధం బలోపేతం అవుతుందని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు దేశాల ప్రజల జీవితాలు మెరుగుపరుద్దమని, ప్రపంచ శాంతి, సుస్థితర, శ్రేయస్సు కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయ దుందుభి మోగిస్తున్నారు. ట్రంప్ మ్యాజిక్ ఫిగర్ 270 దాటేశాడు.. స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్ సత్తా చాటారు. ఈ ఫలితాలపై ట్రంప్ కూడా స్పందించాడు. తన జీవితంలో ఇలాంటి క్షణం ఎప్పుడూ చూడలేదని, అమెరికా ప్రజల కష్టాలు తీరబోతున్నాయని చెప్పారు. అమెరికా ప్రజలు ఇలాంటి విజయాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. అమెరికాకు పూర్వవైభవం తెస్తానని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేస్తానని, తన గెలుపుతో అమెరికాకు మేలు జరుగుతుందన్నారు .స్వింగ్ రాష్ట్రాల్లో తాను ఊహించిన దానికంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని చెపుకొచ్చారు. తనకు 315కు పైగా ఎలక్టోరల్ ఓట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తన విజయానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సెనెట్‌తో పాటు కాంగ్రెస్‌లో కూడా తమకే ఆధిక్యమని ఉందన్నారు. కొత్త చట్టాలను తీసుకురావడానికి తమకు ఇబ్బందులు లేవని, అమెరికాకు స్వర్ణయుగాన్ని తీసుకొస్తామని చెప్పారు. అసాధ్యాన్ని అమెరికా ప్రజలు సుసాధ్యం చేశారన్నారు. ఎవరైనా చట్టబద్ధంగానే దేశంలోకి రావాలని, సరిహద్దులను నిర్ణయిస్తామన్నారు. మస్క్ సహా తన విజయం కోసం పనిచేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. తన విజయంలో ఎలాన్ మస్క్‌దే కీలకపాత్ర ఉందని, అమెరికా రాజకీయాల్లో కొత్త స్టార్ ఎలాన్ మస్క్ అని కొనియాడారు. ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ తనకు సరైన ఛాయిస్ అని చెప్పుకొచ్చారు.



# సచివాలయాలకు స్టేషనరీ పంపిణీ

**టీ మీడియా ,నవంబర్ 6, పెద్దదోర్నాల :**పెద్దదోర్నాల మేజర్ పంచాయతీ కార్యాలయంలో 1.2.3.4. సచివాలయాలకు మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక . స్టేషనరీ. కంప్యూటర్స్ ఇతర సామాగ్రిలను అందజేశారు. సర్పంచ్ చిత్తూరి హారిక మాట్లాడుతూ. సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ పేద ప్రజలకు పనులుచేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి. శివ కోటేశ్వరరావు. బ్రహ్మచారి. కృపాచారి సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ వ్యవస్థను బహిష్కరించాలి

## -అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్


**టీ మీడియా, నవంబర్ 6, వనపర్తి బ్యూరో :** కార్పొరేట్ మాల్స్ వద్దు – చిరు వ్యాపారులే ముద్దు. వనపర్తిని నాశనం చేస్తున్న అదాని, అంబానీ లాంటి పెద్దల కార్పొరేట్ వ్యవస్థను బహిష్కరిద్దాం కదలిరండి మేధావులకు , యువకులకు అఖిలపక్ష ఐక్యవేదిక పిలుపు. వనపర్తి పట్టణం, జిల్లా బాగుపడాలంటే చిరు వ్యాపారుని, ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో ఆలోచించి వనపర్తిలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న కార్పొరేట్ వ్యవస్థను తరిమికొట్టాలని మీ అందరి తరపున అఖిలపక్ష ఐక్యవేదిక పిలుపునిస్తున్నది. చిరు వ్యాపారులు నష్టపోయి వ్యాపారాలు లేక వీధిన పడతారు. మిగతా వ్యవస్థలపై భారం పడి వనపర్తి నాశనం అవుతుందని వనపర్తిని కాపాడుదాం. సేవ్ వనపర్తి – హటావో కార్పొరేట్. అంటూ ఐక్య పోరాటం చేస్తుంది. రాబోవు రోజుల్లో మీ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లి ప్రతి ఒక్కరికి అర్థం చేయించేలా ఐక్య వేదిక పాటు పడుతుందని సతీష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ , కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, సీనియర్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, బి. ఎస్. పి టౌన్ ప్రెసిడెంట్ గంధం భరత్, శివకుమార్, రాములు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన


## - డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి

**టీ మీడియా, నవంబర్ 6, వనపర్తి బ్యూరో :** పెద్దమందడి మండలం మోజర్ల, పెద్దమందడి , పామిరెడ్డి పల్లె గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వాళ్లు ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ సిఎం .రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రెండు లక్షల రుణమాఫీ పైకి శ్రీకారం తెలంగాణ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని అన్నారు. రెండు లక్షల వరకు రుణమాఫీ జరిగింది. రెండు లక్షల పైబడిన రైతులకు కొన్ని సాంకేతిక లోపాల వల్ల రుణమాఫీ కాలేదు వాళ్లకు త్వరలోనే రుణమాఫీ చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతన్నలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని అన్నారు. రైతులకు వడ్లకు గిట్టుబాటు ధర ఏ గ్రేడ్ 2.320/–బి గ్రేడ్ కు 2.300/– రూపాయలు ఇస్తుందని సన్న వడ్లకు 500 /– రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతన్నలకు కావాల్సిన గన్ని బ్యాగులను కొరత లేకుండా సప్లై చేయాలని పై అధికారులకు ఫోన్లో మాట్లాడి సూచించారు. చిన్నారెడ్డి రైతులతో మాట్లాడుతూ రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్యలు ఉన్న నా దగ్గరికి రండి సమస్యలను పరిష్కరిస్తామని రైతన్నలకు భరోసానిచ్చారు. రైతన్నలకు రెండో పంట వేయడానికి సంసిద్ధం కావాలని మీకు నీటి కొరత లేకుండా చూసుకునే బాధ్యత నాదే అని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, పెద్దమందడి ఎంఏఓ సైదులు యాదవ్ , సింగల్ విండో మాజీ అధ్యక్షుడు ఐ సత్య రెడ్డి, వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, పెద్దమందడి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి. పెంటన్న యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మొగిలి సత్యారెడ్డి, పెద్దమందడి మాజీ వైస్ ఎంపీపీ సాక వెంకటయ్య, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం, పెద్దమందడి ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు దయాకర్, సింగల్ విండో నెంబర్లు గట్టు సుందరమ్మ, వాకిటి నరేష్, రామ్ సింగ్ నాయక్, పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, పెద్దమందడి బీసీ సెల్ అధ్యక్షుడు రఘు, మోజర్ల మాజీ సర్పంచ్ ఎం. నాగరాజు, బాల్ చంద్రి, రాఘవేంద్ర రెడ్డి, రమేష్ గౌడ్, విట్ట రాజబాబు, పెద్ద సత్తిరెడ్డి, ఆయా గ్రామాల రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పలు వివాహాలకు హాజరైన మాజీ మంత్రి

**టీ మీడియా, నవంబర్ 6, వనపర్తి బ్యూరో :** గోపాల్పేట్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ యూత్ జనరల్ సెక్రెటరీ అరవింద్ , లోకేష్ వివాహాలకు హాజరై ఆశీర్వదించిన నిరంజన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల అధ్యక్షుడు బాలరాజు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ , మాజీ ఎంపిటిసి కాశీనాథ్, మాజీ కోఆప్షన్ మతిన్ , రాజేష్ గౌడ్, మన్యం నాయక్, శరత్ బాబు, సురేందర్, వడ్డే గోపాల్, కాట్రావత్ కృష్ణయ్య, మాల గోపాల్, శివకృష్ణ, బాలస్వామి, మహేష్, జాను, ఓంకార్ శీను, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**టీ మీడియా ,నవంబర్ 6 ,ఆత్మకూరు :**మక్తల్ నియోజకవర్గం ఆత్మకూర్ మండలం పిన్నంచర్ల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు మరియు అధికారులతో కలసి ప్రారంభించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో పడతాయని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు, ఈ సీజన్ నుండే సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని, ఏ వన్ గ్రేడ్ క్వింటాలుకు రూ. 2320, సన్న వడ్లకు రూ. 2820 మద్దతు ధర గా ఉంటుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని అన్నారు. నాడు ప్రతిపక్షంలో కల్లాలకు కాంగ్రెస్ పేరుతో రైతుల కష్టాలను స్వయంగా చూసి, రైతులెవరు ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని పేర్కొన్నారు, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల నుండి తాలు, తరుగు పేరిట 5 నుండి 6 కిలోల ధాన్యాన్ని రైతుల నుండి దోచుకునేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, రైతుల బాధలు తెలిసిన ప్రభుత్వమని తెలిపారు, గతంలో మాదిరిగా తాలు పేరుతో ధాన్యంలో కోతలు పెట్టొద్దని హెచ్చరించారు, ధాన్యం కొనుగోళ్లు పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, గన్ని బ్యాగులు అవసరం ఉంటే ముందస్తు సమాచారం ఇవ్వాలని అధికారులను కోరారు, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.




# వసతి గృహ విద్యార్థులకు వైద్య శిబిరం

**టీ మీడియా, నవంబర్ 6, వనపర్తి బ్యూరో :** విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఉదయం జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బిసి ఏ, బి, బాలుర కళాశాల వసతి గృహంలో విద్యార్థులకు కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ రాచాల రష్మిక రెడ్డి, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు . వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా నీరు నిలువకుండా చూసుకోవాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా అవసరమని విద్యార్థులు భోజనానికి ముందు తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవాలని అన్నారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్ ,చికెన్ గున్యా, డెంగ్యూ మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు చలి, జ్వరం సంబంధించిన లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ రాచాల రష్మిక రెడ్డి, వైద్య సిబ్బంది, వసతి గృహ సంక్షేమ అధికారులు ఎస్. అంజనేయులు, ఎస్. నరేందర్ రెడ్డి , వసతి గృహ సిబ్బంది, వైద్య సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి

**టి మీడియా,నవంబర్ 6, రామగుండం క్రైమ్:**రామగుండం కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.ఐజి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డు లు చెక్ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. సిబ్బంది తో మాట్లాడివారు చేసే విధులు మరియు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం జరిగింది. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు,వారు చేస్తున్న విధులు,పని తీరు,వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు,ఇక్కడ ఉండే ప్రజల గురించి,కాలనీ, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. బ్లూ క్లోట్స్ సిబ్బంది తో మాట్లాడి డయాల్ 100 కాల్స్ కి స్పందించి,వారు సంఘటన స్థలం కి చేరుకొన్న టైం వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. నైట్ టైం లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో అనుమానితుల ఫింగర్ ప్రింట్స్ తప్పనిసరిగా సేకరించాలని మరియు బ్లూ క్లోట్స్ సిబ్బంది విధులు అడిగి తెలుసుకోవడం జరిగింది. పెట్రో కార్ వాహనంలలో ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రాగన్ లైట్,రోప్స్,కోన్స్, క్రైమ్ ప్రొటాక్ట్ రిబ్బన్,రైట్ గేర్ కిట్ హెల్మెట్,స్టోన్ గార్డ్,లాఠీ, బాడీ ప్రొటెక్టర్ లు తప్పనిసరిగా ఉండాలని సూచించడం జరిగింది. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు,డిసి లు,సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను,ఇంపార్టెంట్పాయింట్బుక్స్‌నుతప్పనిసరిగాతనిఖీచేయాలి. స్కూల్స్,కాలేజీ,ప్రధాన కూడాళ్ళ వద్ద విశబుల్ పోలీసింగ్ ఉండాలి,ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలి. గంజాయి మత్తు పదార్థాల సరఫరా,విక్రయం,అక్రమ రవాణా,సేవించడం,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు,ఎస్ఐ ప్రసాద్ ఉన్నారు.



# దేవస్థాన నిర్మాణ పనులు పరిశీలించిన మాజీ మంత్రి

**టీ మీడియా, నవంబరు 6,వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోని 3వ వార్డ్ పాతబజార్ నందు రోడ్ విస్తరణలో భాగంగా వీరాంజనేయ స్వామి దేవాలయ రోడ్డుకు కిందిభాగంలోకి వెళ్ళడముతో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దేవాలయం నూతనంగా నిర్మించేందుకు సంకల్పించి తన వ్యక్తిగతంగా 5లక్షలు ఇవ్వడం జరిగింది. కమిటీ ఆధ్వర్యములో నిర్మాణములో ఇతరత్రా సహకారం అందించడం జరిగింది. దేవాలయ నిర్మాణ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నిర్మాణ పనులు పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. నిరంజన్ రెడ్డి వెంట నీలస్వామి,మాజీ కౌన్సిలర్ వసంతా, శ్రీనివాసులు , జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, జాత్ను నాయక్, గంధం.పరంజ్యోతి, మహేశ్వర్ రెడ్డి, చిట్యాల.రాము,లక్ష్మణ్,శివ,తోట.శ్రీను తదితరులు ఉన్నారు.



# డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయండి

## -పరిష్కరించకపోతే రిలే దీక్షలు

**టీ మీడియా ,నవంబర్ 6, మక్తల్:** మక్తల్ నియోజకవర్గ పరిధిలో దాదాపుగా 70మందికి పైగా ఉన్న డయాలసిస్ పేషెంట్లు డయాలసిస్ చేసుకోవడానికి అనేక ఇబ్బందులకు ఓర్చుకొని నారాయణపేట,మహబూబ్ నగర్ వంటి పట్టణాలకు వెళ్లడం జరుగుతున్నది. మక్తల్ లో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. గ్రామాల నుండి నేరుగా నారాయణపేట, మహబూబ్నగర్ వంటి పట్టణాలకు వెళ్లడానికి కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో మండల కేంద్రాలకు వచ్చి అక్కడి నుండి డయాలసిస్ సెంటర్లకు వెళ్లి డయాలసిస్ చేసుకుని తిరిగి రావాలంటే తీవ్రవేతనకు గురవుతున్నారు. పైగా ఎక్కువ దూరం ప్రయాణం చేయలేని రోగుల పరిస్థితి.

వీరంతా వారానికి కనీసంగా మూడుసార్లు డయాసిస్ చేసుకోవాల్సి ఉండటంతో కనీసంగా చార్జీలకు కూడా డబ్బులు లేక డయాలసిస్ చేసుకోలేక వాళ్ళ ఇళ్ల దగ్గరే ఉండిపోతున్నారు కొత్తగా వచ్చిన పాలకులు కూడా డయాలసిస్ సెంటర్ ఏర్పాటులో అదే నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. మరోపక్క ప్రతి రెండు నెలలకోసారి ప్రతి మూడు నెలలకోసారి కొత్త డయాలసిస్ సెంటర్లు వైద్య ఆరోగ్య శాఖ వారి చేత అప్రూవల్ అవుతూనే ఉన్నాయి . అందులో 20 మందికి కంటే తక్కువ డయాలసిస్ పేషంట్లు ఉన్న కొన్ని ప్రాంతాలలో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు అవుతుండటం గమనార్హం. కానీ మన మక్తల్ లో మాత్రం పాలకుల నిర్లక్ష్యం వలన, ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోని తీరు వలన అన్ని అర్హతలు ఉన్న మక్తల్ నియోజకవర్గంలో మాత్రం డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయకపోవడం వలన ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటూ వారి కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్న దారుణమైన దయనీయ పరిస్థితి ఉన్నది. లేనియెడల మేము రిలే ఫాస్ట్ నిరాహార దీక్షలకు పిలుపునిచ్చి ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలోఅంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులు వెంకటేష్, పోలప్ప, రామకృష్ణ, జగ్గలి రవికుమార్, మద్దిలేటి, రామకృష్ణ,కుమ్మరి కిష్టప్ప, ఎండి కలీం,లోకే తేజ వర్ధన్,ఆదం రాకేష్,జగ్గలి రమేష్, జుట్ల రామచందర్,కట్టెం సురేష్, శ్రీహరి బ్యాగరి, ముదుమాల్ మహాదేవప్ప, మాలె కట్టే శ్రీనివాస్, కుర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# దీగ్రాస్ ఎన్నికల సమన్వయ కర్తగా

## -ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, నవంబర్ 6, వనపర్తి బ్యూరో :** మహారాష్ట్ర దీగ్రస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం జోరందుకుంది. దీగ్రాస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా నియమింపబడ్డ ఎమ్మెల్యే అలయన్స్ పార్టీలైన శివసేన, ఎన్సిపి పార్టీ పెద్దలతో కలిసి తమ అభ్యర్థి మాణిక్ రావ్ ఠాక్రేని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు. హస్తం గుర్తుకే తమ విలువైన ఓటు వేసి కాంగ్రెస్, శివసేన, ఎన్సిపి ఉమ్మడి అభ్యర్థి అయిన మాణిక్ రావ్ ఠాక్రేని గెలిపించాలని ఓటరు మహాశయులను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో అలయన్స్ పార్టీల పెద్దలు తెలంగాణ రాష్ట్ర నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### నియోజకవర్గం పెద్దలతో...

మహారాష్ట్ర రాష్ట్రం యావత్మాల్ జిల్లాఎంపీ సంజయ దేశముఖ్ ని, పవన్ జైస్వాల్ ని మర్యాదపూర్వకంగా కలిసినా , దీగ్రాస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త తెలంగాణ రాష్ట్రం వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి .ఈ సందర్భంగా వారు ఇరువురు దీగ్రస్ నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఎన్నికల ప్రచారానికి కేవలం 15 రోజులే మిగిలి ఉందని వ్యూహాత్మక ప్రచార నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మాణిక్ రావు ఠాక్రేని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు, శివసేన పార్టీ పెద్దలు ఉద్ధౌఠాక్రే, ఎన్సిపి పార్టీ పెద్దలు శరద్ పవర్ మండల నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక వెంటనే ఏర్పాటు చేయాలి

**-చాలీచాలని స్మశాన వాటిక**

**-ఇబ్బందులు ఎదుర్కొంటున్న హిందువులు**



**టీ మీడియా, నవంబర్ 6, వనపర్తి బ్యూరో :** భారతీయ జనతాపార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బచ్చు రాము, పట్టణ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి పట్టణం ఏర్పాటు అయి సుమారు 300 సం,, రాలు అవుతుంది. కానీ వనపర్తిలో నేటి వరకు హిందూ స్మశానవాటిక గతంలో ఉన్నది సరిపోవడం లేదు కాబట్టి. దీనితో హిందువుల స్మశాన వాటికను నూతనంగా ఏర్పాటు చేయాలని ఖనన సంస్కారాలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వనపర్తి పట్టణంలో ఇదివరకే మతాలవారికి స్మశాన వాటికలు వున్నా పట్టణంలో అత్యధిక జనాభా వున్నా కూడా హిందూ స్మశానవాటిక లేకపోవడం సిగ్గుచేటుగా వున్నది. (ప్రస్తుతం పట్టణంలో జనాభాకు) అనుగుణంగా స్థలం కేటాయించకుండా కేవలం కంటితుడుపుగా కొంత స్థలం కేటాయించగా అట్టి స్థలంలో ఖననం కొరకు త్రవ్వగా ఇదివరకే ఖననం చేసిన పుర్రెలు బయటపడుతున్నవి. దహనసంస్కారాలకు అక్కడ పనిచేసేవారు 20 నుండి వేల రూపాయల దాకా డిమాండ్ చేస్తుండంతో మధ్యతరగతి వారు పేదవారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అన్ని రాజకీయ పార్టీలు, గత ప్రజా ప్రతినిధులు వనపర్తి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని గొప్పలు చెప్పు కుంటున్నారు. కానీ ఎవరైన మరణిస్తే 6 అడుగుల స్థలం లేక ఇబ్బందులు పడే పరిస్థితులు ఏర్పడినవి. ఇప్పుడున్న స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు లేవు. నీటివసతి, మరుగుదొడ్లు, మహిళలు దుస్తులు మార్చుకొనుటకు కావలసిన సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వనపర్తి పట్టణంలో పరిసర ప్రాంతాలలో భూముల ధరలు విపరీతంగా పెరిగినందున ప్రయివేట్ స్థలాల్లో ఖనన సంస్కారాలు చేయనీయడం లేదు.

కావున వనపర్తి పట్టణ జనాభాను పరిగణలోకి తీసుకుని నూతనంగా స్మశాన వాటిక ఏర్పాటు చేసి మౌళిక వసతులు ఏర్పాటు చేసి పట్టణ ప్రజల ఇబ్బందులను తొలగించగలరని కోరారు . ఇట్టి సమస్యపై తక్షణమే స్పందించగలరని కోరారు. లేనిచో ఇట్టి సమస్యపై భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా, నిరాహారదీక్ష కార్యక్రమాలు చేపట్టగలమని తమరికి మనవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ , మాజీ కౌన్సిలర్ ఏ సీతారాములు, సుమిత్రమ్మ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న వెంకటేశ్వర రెడ్డి, ఓ బి సి పట్టణ అధ్యక్షుడు కాటమను కృష్ణ గౌడ్, బత్తిని మధు వనపర్తి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి, నవీన్ చారి , ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు బిజెపి చాణక్య, నారాయణ, రాములు, గోవిందు, సుబ్రహ్మణ్యం, పాల్గొనడం జరిగింది.

# గుట్టకు తరలిన స్వామివారి ఆభరణాలు



**టీ మీడియా ,నవంబర్ 6 ,ఆత్మకూరు** :శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి ఆభరణాలు (అలంకారం) ఆత్మకూరు పట్టణంలోని ఎస్.బి.ఐ బ్యాంక్ నుండి కురుమూర్తి స్వామి దేవాలయానికి బ్యాండ్ మేళాలతో, అడుగుల భజన, భక్తుల కోలాహలం మధ్య కురుమూర్తి వాస గోవిందా గోవిందా అని నామస్మరణతో ఊరేగింపుగా బయలుదేరాయి. ఆత్మకూరు నుండి అమ్మాపురం లోని సంస్థానాధీశులు రాజా సోంభుపాల్ గృహంలో ప్రత్యేక పూజలు చేసి అక్కడి నుండి స్వామి వారి గుట్టకు బయలుదేరి స్వామి వారిని అలంకరిస్తారు. స్వామి వారి నగలకు బ్యాంక్ లో నిర్వహించిన ప్రత్యేక పూజ మరియు ఊరేగింపులో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి, నారాయణపేట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నారాయణపేట జిల్లా సభ్యత్వం ఇన్చార్జి బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి,ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ యాదవ్, ఆత్మకూర్ మున్సిపల్ సభ్యులు, ఆత్మకూరు బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్, దేవరకద్ర బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి, ముక్కెర వంశస్థులు రాజా సోము భూపాల్, రాష్ట్ర టిపిసిసి అధ్యక్షులు నాగరాజు గౌడ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మొగిలి గంగాధర్ గౌడ్, ఆత్మకూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేష్, ఆత్మకూర్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ నల్లగొండ శీను, తదితర నాయకులు ఇతర మండలాల వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వనపర్తి డిఎస్పి, ఆత్మకూరు సిఐ శివకుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**టీ మీడియా, నవంబర్ 6, వనపర్తి బ్యూరో :** జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని, రైస్ మిల్లర్లు నిబంధనల అంగీకార పత్రం ఇస్తే ధాన్యం కేటాయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, మిల్లర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని, రైస్ మిల్లర్లు అండర్టేకింగ్ ఇస్తే ధాన్యం కేటాయించడం జరుగుతుందన్నారు. బ్యాంకు గ్యారంటీ లకు వారం గడువు ఉంటుందని, ప్రస్తుతానికి అండర్టేకింగ్ ఇస్తే ధాన్యం కేటాయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పెండింగ్ ఉన్న సీఎంఆర్ అప్పగింత విషయంలో నవంబర్ చివరి నాటికి ప్రభుత్వం గడువు పొడిగించడం జరిగిందని, కాబట్టి వేగంగా ఎఫ్ సీ ఐకి బియ్యం అప్పగించాలని చెప్పారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై డిఎం ఇర్ఫాన్, సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపతులపై అడిట్ నిర్వహించాలి

**-ప్రసవాల సంఖ్య పెంచాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




**టీ మీడియా, నవంబర్ 6, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా సంవత్సరం చివరి నాటికి జిల్లాలోని 30 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి ఒక్కరికీ మధుమేహ వ్యాధి పరీక్షలు పూర్తి చేయాలి.గర్భిణీల ఆన్లైన్ నమోదు వంద శాతం జరగాలి . గర్భ విచ్ఛితి చేస్తున్న ప్రైవేట్ ఆసుపతుల పై అడిట్ నిర్వహించాలి. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని లేబర్ వార్డుల్లో అన్ని సదుపాయాలు సమకూర్చినందున ప్రసవాల సంఖ్య పెంచాలి అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.వనపర్తి జిల్లాలోని 30 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి ఒక్కరికీ ఉచిత మధుమేహ పరీక్షలు చేసే కార్యక్రమాన్ని మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్య అధికారులను ఆదేశించారు.బుధవారం మధ్యాహ్నం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం అయిదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరుగుచున్న ఉచిత మధుమేహ పరీక్షల నిర్వహణ కార్యక్రమాన్ని మరిన్ని ప్రాథమిక కేంద్రాల్లో విస్తరించి డిసెంబర్ చివరి నాటికి పేద ధనిక అనే సంబంధం లేకుండా 30 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి ఒక్కరికి ఉచిత మధుమేహ పరీక్షలు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్లూకో మీటర్ ద్వారా మధుమేహం పాజిటివ్ వచ్చిన వ్యక్తి నుండి రక్త నమూనా సేకరించి పూర్తిస్థాయి పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.వైద్య సేవల నిమిత్తం గర్భిణీల ఆన్లైన్ నమోదు ప్రక్రియ వందశాతం జరగాలని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునే గర్భిణుల వివరాలు సేకరించి వారి వివరాలు సైతం నమోదు చేయాలని సూచించారు. ఏ.ఎన్.సి చెకప్ మొదటి నుండి నాల్గవ ట్రైమిస్టర్ వరకు వంద శాతం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని లేబర్ వార్డుల్లో ఎయిర్ కండిషన్, వేడి నీళ్లకు గీజర్, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు సంఖ్య గణనీయంగా పెంచాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిల పై నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంచేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. అక్టోబర్ మాసంలో జిల్లా వ్యాప్తంగా 713 ప్రసవాలు జరుగగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో 491 ప్రసవాలు జరుగగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో 222 ప్రసవాలు జరిగినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గణాంకాలు వివరించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో 75 శాతం సీజేరియన్ ద్వారా ప్రసవాలు నిర్వహించినట్లు కలక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

స్పందించిన కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సకల సదుపాయాలు కల్పించినందున అన్ని ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. గర్భిణుల రిజిస్ట్రేషన్, ఏ.ఎన్.సి చెకప్, ప్రసవాలు తక్కువగా నిర్వహించిన పి.హెచ్ సి కేంద్రాల మెడికల్ అధికారులను కారణాలు తెలుపాల్సిందిగా కలక్టర్ ప్రశ్నించారు. నిర్లక్ష్యం వీడాలని ఆదేశించారు. గర్భం దాల్చిన తర్వాత ఏదైనా వైద్య కారణాల వల్ల 6 నుండి 20 వారాల వ్యవధిలోనే గర్భస్రావం చేయించాల్సి ఉంటుందని కానీ నిబంధనలకు విరుద్ధంగా గడువు దాటిన తర్వాత గర్భ విచ్ఛితి చేసే ప్రైవేట్ ఆసుపత్రుల పై ఆడిట్ నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్దిష్ట గడువు దాటిన తర్వాత గర్భ విచ్చితీ చేయించేందుకు జిల్లా కమిటీ ఆమోదం పొందాల్సి ఉంటుందని తెలియజేశారు. జిల్లాలో ఆయుష్మాన్ భారత్ (ఆభా) నమోదు నమోదు వేగవంతం చేయాలని ఆదేశించారు. శ్యామ్ మ్యామ్ పిల్లల ఆరోగ్యం పై ప్రోటోకాల్ ప్రకారం వైద్య సేవలు అందించి జిల్లాలో స్యామ్ మ్యామ్ పిల్లల సంఖ్య తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమానం ఉన్న రోగులకు క్షయ వ్యాధి పరీక్షలు విధిగా నిర్వహించి క్షయ వ్యాధి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ఆశా కార్యకర్తలకు వారి నిర్ణీత నమూనా దిన చర్య పుస్తకాలను అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి డా. జయ చంద్ర మోహన్, సహాయ అధికారి డా. బి. శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, డా. కే. రామచంద్రరావు, డా. ఝాన్సి, పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి యోగ ధ్యానం నడక


**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్ర మోహన్**



**టీ మీడియా, నవంబర్ 6, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్ర మోహన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశం మందిరంలో జిల్లాలోని అందరూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారులందరికీ ప్రభావవంతమైన ఆరోగ్యం శ్రేయస్సు కోసం ఆవిష్కరణ గురించి వివరించడం జరిగింది. దినచర్యలో ప్రశాంతమైన మనసు, ఆరోగ్యకరమైన ఆహారం, స్వచ్ఛమైన ప్రకృతి సమక్షంలో క్రమ పద్ధతిలో జీవనం కొనసాగిస్తే వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, ఆయుర్వేద పద్ధతిలో అందుబాటులో ఉన్న అన్ని దినుసులను వినియోగించుకుని ఉపయోగించుకుంటే ఎలాంటి జబ్బులు దరి చేరకుండా ఆరోగ్యంగా ఉండటానికి వీలవుతుందని ప్రతి ఒక్కరూ యోగ, ధ్యానం , నడక లాంటివి చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, శ్రీ డా. సాయినాథ్ రెడ్డి , శ్రీ డా .కే రామచంద్రారావు , డాక్టర్ పరిమళ , జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు మహేశ్వర చారి, శ్రీనివాస్ కొండ, నర్సింగరావు , జిల్లా ఎన్సిడి డేటా మేనేజర్ అశోక్ పాల్గొనడం జరిగింది.

# భారీ కుంభకోణానికి రేవంత్ సర్కారు ప్లాన్

**-కాళేశ్వరం నీళ్లను మూసీలోకి పంపిస్తారంట,**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




**టీ మీడియా ,నవంబర్ 6,హైదరాబాద్ :**భారీ కుంభకోణానికి సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ తెరతీసిందని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ .. కాళేశ్వరం నీళ్లను గండిపేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట, దీనికోసం ? 5,500 కోట్లు ఖర్చు చేస్తారట.. ఇది మరో కుంభకోణమని ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు ?11 వందల కోట్లతో అన్ని సిద్ధం చేశామని అన్నారు. కానీ, పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని ?5,500 కోట్లకు పెంచారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చుకున్నారని చెప్పారు.

### ఐఏఎస్ అధికారులు రిస్కు చేయొద్దు

ఐఏఎస్ అధికారులు రిస్కు తీసుకోవద్దని కేటీఆర్ సలహా ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే తాము అధికారంలోకి వచ్చాక విచారణ ఎదుర్కోవలసి ఉంటుందని, ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా తమకు తెలుసని చెప్పారు..

### కుంభకోణాలను ప్రజలకు వివరిస్తా

ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని, కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. దాన్ని కూడా మేఘాకు ఇవ్వడానికి సిద్ధం చేసుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్ర కు మూటలు పోయాయని, ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని పేరుపెట్టిన మీరు ఆ సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం కుంభకోణాలను ప్రజలకు ముందే వివరిస్తున్నానని తెలిపారు. ఎందుకు మీరు ఈ దోపిడీలు చేస్తున్నారో మాకు తెలుసని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు చేస్తే అధికారుల ఉద్యోగాలు కూడా పోతాయని హెచ్చరించారు.

### కేసీఆర్ ఎంతో గొప్పగా పనిచేశారు

సాగు నీటి రంగంలో కేసీఆర్ ఎంతో గొప్పగా పనిచేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశంలో ఎవరూ చేయని విధంగా కాళేశ్వరం కట్టారని తెలిపారు. వాయు వేగంతో తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు కేసీఆర్ నిర్మించారని గుర్తు చేశారు. కానీ అప్పట్లో మేఘా ఇంజనీరింగ్ సంస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా కమీషన్ల కోసమే అంటూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి మాట్లాడారని తెలిపారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కూడా మేఘా కృష్ణారెడ్డిని పొలిటికల్ మాఫియా అంటూ కామెంట్ చేశారని చెప్పారు. ఏ కంపెనీని ఆంధ్రా కంపెనీ అన్నారో.. ఏ కంపెనీని ఈస్ట్ ఇండియా అన్నారో, ఏ కంపెనీ అరాచక కంపెనీ అన్నారో ఆ కంపెనీపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు.

### సుంకిశాల ద్వారా హైదరాబాద్‌కు నీళ్లు


హైదరాబాద్‌కు నీళ్ల తీసుకురావటానికి సుంకిశాల ప్రాజెక్ట్ చేపట్టామని కేటీఆర్ తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం, మున్సిపల్ మంత్రి కూడా అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్ట్ ను పట్టించుకోవడం లేదని అన్నారు. సుంకిశాలలో మేఘా కంపెనీ క్రిమినల్ నెగ్లిజన్స్ కారణంగా రిటైనింగ్ వాల్ కూలిపోయిందని తెలిపారు. ఈ విషయాన్ని అసలు బయటకు తెలియకుండా ముఖ్యమంత్రి సహా ప్రభుత్వం దాచి పెట్టిందని మండిపడ్డారు. ఎందుకు దాచి పెట్టారో చెప్పాలంటూ గతంలోనే డిమాండ్ చేశానని ఆయన గుర్తు చేశారు.

# సీజనల్ వ్యాధులు పై అవగాహన



**టీ మీడియా, నవంబర్ 6, పెద్దదోర్నాల :**పెద్ద దోర్నాల మండలంలోని..పెద్ద బొమ్మలాపురం గ్రామంలో సీజనల్ డిసీజెస్ అవగాహన కార్యక్రమం ఈరోజు జరిగినది. ఈ కార్యక్రమం లో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ .రమేష్ బాబు. మరియు మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు, చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని మరియు ఇంటా బయటా నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని కూలర్లు, ఫ్రిజ్ లు, తొట్లు, టైర్లు కొబ్బరిబోండాల్లా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కాచి చల్లార్చి వడపోసిన నీటిని త్రాగాలి అని కూడా చెప్పారు. మలేరియా, డెంగ్యూ, చికిన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పినారు. ధో మలు కుట్టకుండా జాగ్రత్త లు తీసుకోవాలని చెప్పినారు.ఇంటింటికి తిరిగి కరపత్రాలు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త భాను, ఆశాలు, ఏ. డబ్ల్యూ డబ్ల్యూ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం




**టీ మీడియా ,నవంబర్. 6, పెద్ద దోర్నాల:**పెద్దదోర్నాల మండలం మండల సమైక్య భవనములో నేడు ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి . ఎం. నాసర్ రెడ్డి. మాట్లాడుతూ ఉల్లాస్ శిక్షణ గురించి ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా ప్రభుత్వ పథకాలు అందుకొని అందులో భాగంగా ప్రతి మహిళ నిరక్షరాస్యత నుండి అక్షరాస్యత వైపు మరలాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వయోజన విద్య సూపర్వైజర్ మార్కాపూర్ కన్నెబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక అక్షరాస్యతో పాటు సామాజిక అభివృద్ధి వైపు మరియు ఆర్థిక అక్షరాస్యత వైపు మరలి మహిళ అక్షరాస్యులు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏ పి ఎం దర్శనం పోలయ్య మరియు సీ.సీ.లు ఆశీర్వాదం, శ్రీను మరియు సంఘ సభ్యులు వాలంటీర్లు. పాల్గొన్నారు

## అన్యమత ప్రచారంపై కఠిన చర్యలు

**-టీటీడీ చైర్మన్‌బీఆర్ నాయుడు**



**టీ మీడియా ,నవంబర్ 6,తిరుమల :** కలియుగ ప్రత్యక్షదైవం కొలువుదీరిన తిరుమలలో అన్యమత ప్రచారంపై కఠిన చర్యలు తీసుకుంటామని టీటీడీ నూతన చైర్మన్‌బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. టీటీడీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న అనంతరం తొలిసారిగా టీటీడీ అధికారులతో సమీక్షను నిర్వహించారు. శ్రీవారి నిధుల వినియోగంపై విజిలెన్స్ విచారణ జరుగుతుందని పేర్కొన్నారు. శ్రీవారి పవిత్రతను కాపాడేందుకు కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో పాలక మండలి నూతన సభ్యులు పాల్గొన్నారు.

**చైర్మన్ ప్రమాణం** తిరుమల తిరుపతి దేవస్థానాల ధర్మకర్తల మండలి చైర్మన్ గా బి.ఆర్.నాయుడు బుధవారం ఉదయం శ్రీవారి ఆలయంలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా క్షేత్ర సాంప్రదాయం పాటిస్తూ కుటుంబ సభ్యులతో కలిసి భూ వరహాస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి ఆలయానికి చేరుకున్నారు. టీటీడీ అధికారులు బి.ఆర్.నాయుడుకు స్వాగతం పలికారు.ఆలయంలో బంగారు వాకిలి వద్ద ఈవో జె.శ్యామలరావు బి.ఆర్.నాయుడు తో ప్రమాణం చేయించారు. అనంతరం ఆయన శ్రీవారిని దర్శించుకోగా రంగ నాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఈవో చైర్మన్ ను శాలువతో సన్మానించి ప్రసాదం, చిత్రపటం, డైరీలు, క్యాలెండర్లు అందించారు.

**సభ్యుల ప్రమాణం..** అనంతరం ధర్మకర్తల మండలి సభ్యులుగా దేవాదాయశాఖ సెక్రటరీ సత్య నారాయణ, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జంగా కృష్ణమూర్తి, మల్లెల రాజశేఖర్ గౌడ్, జాస్తి పూర్ణ సాంబశివరావు, ఎం.ఎస్.రాజు, నర్సిరెడ్డి, బూంగునూరు మహేందర్ రెడ్డి, అనుగోలు రంగ శ్రీ, ఆనంద్ సాయి, జానకి దేవి తమ్మిశెట్టి, ఆర్.ఎన్.దర్శన్, ఎం.శాంతారామ్, ఎస్.నరేష్ కుమార్, డాక్టర్ ఆదిత్ దేశాయ్, ప్రమాణ స్వీకారం చేశారు.

మొదటి పేజీ తరువాయి....

# మరాఠా పీఠం ఎవరిది..?

ప్రాంతాలలో ఆందోళనలు%ౌ% ఇవన్నీ ఓటర్లపై ప్రభావం చూపే అంశాలే. రాష్ట్రంలోని ఆరు ప్రాంతాలలో నెలకొన్న ఎన్నికల వాతావరణాన్ని సింహావలోకనం చేసుకుంటే.

### పశ్చిమ లో

చెరకు తోటలు అధికంగా ఉన్నాయి. అవిభక్త ఎన్‌సిపి, కాంగ్రెస్ పార్టీలకు ఇక్కడ మంచి ఆదరణ ఉంది. ఈ ప్రాంతంలోని ఆరు జిల్లాలలో 70 శాసనసభ స్థానాలు ఉన్నాయి. పశ్చిమ మహారాష్ట్ర రాజకీయాలపై సహకార రంగం ప్రభావం ఎక్కువ. 1960 నుండి మహారాష్ట్రను పాలించిన 20 మంది ముఖ్యమంత్రులలో ఐదుగురు ఈ ప్రాంతం వారే. సీనియర్ నేత శరద్ పవార్‌ది కూడా పశ్చిమ మహారాష్ట్రే. 2014 వరకూ ఇక్కడ కాంగ్రెస్-ఎన్‌సిపి కూటమిదే హవా. గత శాసనసభ ఎన్నికలలో అవిభక్త ఎన్‌సిపి 27, కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, బిజెపికి 20, శివసేనకు ఐదు స్థానాలు వచ్చాయి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో ఈ ప్రాంతంలోని మొత్తం 10 స్థానాలలో ఎంవిఎకు 8 సీట్లు లభించాయి. ఇప్పుడు శరద్ పవార్, ఆయన మేనల్లుడు అజిత్ పవార్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. బిజెపి నుండి సీనియర్ నేతలను ఆకర్షించడంలో శరద్ పవార్ విజయం సాధించగలిగారు. రాబోయే శాసనసభ ఎన్నికలలో అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్‌సిపి ఏ మేరకు ప్రభావం చూపుతుందో వేచి చూడాల్సి ఉంది.

### ఉత్తర మహారాష్ట్రలో

నాలుగు జిల్లాలలో కలిపి 35 శాసనసభ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ గిరిజనులు, ఓబీసీలు అధికంగా ఉంటారు. ఓబీసీల ఓట్లు సంఘటితం కావడంతో గతంలో బిజెపి లబ్ధి పొందగలిగింది. ఉల్లి పండించే రైతులలో పెల్లుబుకుతున్న ఆగ్రహం మహాయుతిని దెబ్బతీసే అవకాశాలు కన్పిస్తున్నాయి. గత లోక్‌సభ ఎన్నికలలో బిజెపికి కేవలం రెండు స్థానాలు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్‌కు రెండు, ఎన్‌సిపి (పవార్), శివసేన (యుబిటి)లకు ఒక్కో స్థానం దక్కాయి. గత శాసనసభ ఎన్నికలలో బిజెపికి 13 సీట్లు లభించాయి. ఎన్‌సిపి 7, సేన 6, కాంగ్రెస్ 5 స్థానాలు గెలుచుకున్నాయి. ఉత్తర మహారాష్ట్రలో మజ్లిస్ పార్టీకి రెండు స్థానాలు వచ్చాయి.గత సంవత్సరం డిసెంబరులో ఉల్లి ఎగుమతులపై విధించిన నిషేధాన్ని ఈ మేలో తొలగించారు. ఉల్లిపై ఎగుమతి సుంకాన్ని 40 శాతం నుండి 20 శాతానికి తగ్గిస్తూ కేంద్రం గత సెప్టెంబరులో నిర్ణయం తీసుకుంది. ఈ అంశాలు ఓటర్లపై ప్రభావం చూపవచ్చు. గిరిజన ఓటర్లు%ౌ%ముఖ్యంగా నాసిక్‌లో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికలలో వీరంతా ఎంవీఏకు బాసటగా నిలిచారు.

### థానే, కొంకణ్‌లో

ఐదు జిల్లాలలో విస్తరించి ఉన్న కోస్తా ప్రాంతంలో 39 శాసనసభ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ బాల్ థాకరే నేతృత్వంలోని అవిభక్త శివసేన ప్రభావం ఎక్కువే. థానే ప్రాంతంలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు గట్టి పట్టుంది. ఈ ప్రాంతంలో కూడా మహాయుతి ప్రభుత్వం భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ఆశలు పెట్టుకుంది. ఆయా ప్రాజెక్టులపై స్థానికులలో నెలకొన్న అసమ్మతిని సొమ్ము చేసుకోవడానికి ఎంవిఎ ప్రయత్నిస్తోంది. రాజ్‌కోట్ కోటలో ఛత్రపతి శివాజీ విగ్రహం కూలిన ఘటనపై ప్రతిపక్షం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. దీనిని ఎన్నికల ప్రచారాంశంగా వాడుకోవాలని అది భావిస్తోంది. గతంలో శివసేనకు కంచుకోటలుగా ఉన్న కొంకణ్, రత్నగిరి, సింధుదుర్గ్‌లో కాలూనాలని బిజెపి ప్రయత్నిస్తోంది.

### ముంబయి...

కొన్ని దశాబ్దాలుగా ముంబయి, దాని పరిసర జిల్లాలలో అవిభక్త శివసేనకు మంచి పట్టుంది. బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్‌పై శివసేన పాతిక సంవత్సరాల పాటు అప్రతిహతంగా ఆధిపత్యం చెలాయించింది. ముంబయి జనాభాలో 28-30 శాతం మంది మరాఠీలే. గుజరాతీలు 19 శాతం ఉండగా, ఉత్తర ప్రదేశ్, బీహార్, కర్నాటక, రాజస్థాన్ నుండి వలస వచ్చిన వారు మరో 40 శాతం వరకూ ఉంటారు. ఈ ప్రాంతంలో 36 శాసనసభ స్థానాలు ఉన్నాయి. మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పేరుతో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ప్రతిపక్ష ఎంవిఎకు ధారవి పునరభివృద్ధి ప్రాజెక్ట్ ఎన్నికల అస్త్రంగా మారింది. ఈ ప్రాజెక్టు కాంట్రాక్టును అదానీ గ్రూప్ దక్కించుకున్న విషయం తెలిసిందే. ధారవిలో ఉండే వారికి పునరావాసం కల్పించే పేరుతో నగరంలోని ప్రభుత్వ భూమిని మహాయుతి సర్కారు అదానీ గ్రూపునకు ధారాదత్తం చేసిందని ప్రతిపక్షాలు విమర్శించాయి. మరాఠీలు, మరాఠీ యేతరుల మధ్య నెలకొన్న రగడ కూడా ఎన్నికల అంశంగా మారుతోంది. రాష్ట్రంలో కొత్తగా చేపట్టిన పారిశ్రామిక ప్రాజెక్టులను ప్రభుత్వం పొరుగున ఉన్న గుజరాత్‌కు కట్టబెడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఇటీవల లోక్‌సభ ఎన్నికలలో ముంబయి ప్రాంతంలో ఎంవిఎ 4 స్థానాలు గెలుచుకోగా బిజెపి, షిండే సేన ఒక్కో స్థానానికి మాత్రమే పరిమితమయ్యాయి.

విదర్భలో

ఈ ప్రాంతంలో 62 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మరాఠాలు, ఓబీసీలు, గిరిజనులు, దళితుల సంఖ్య గణనీయంగానే ఉంది. 11 జిల్లాలు ఉన్న విదర్భ ప్రాంతం ఒకప్పుడు కాంగ్రెస్‌కు పెట్టని కోటగా నిలిచింది. అయితే 1990 ప్రాంతంలో బిజెపి తన ప్రాభవాన్ని చాటుకోవడం మొదలు పెట్టింది. అప్పటి నుండీ విదర్భ బిజెపి -సేన కూటమికి పట్టం కడుతూనే ఉంది. ప్రత్యేక విదర్భ రాష్ట్ర ఏర్పాటుకు బిజెపి వ్యూహాత్మకంగా మద్దతు ఇవ్వడం ఆ పార్టీకి బాగా కలిసొచ్చింది. శివసేన వ్యతిరేకించడంతో ఆ ప్రతిపాదన ఎన్నడూ ముందుకు రాలేదు. విదర్భను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానంటూ బిజెపి కొత్త పల్లవి అందుకుంది. 2019 శాసనసభ ఎన్నికలలో బిజెపికి 29, శివసేనకు 7 సీట్లు వచ్చాయి. ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో విదర్భలోని 10 స్థానాలలో ఎంవిఎకు 7 సీట్లు లభించాయి. ఆర్‌ఎస్‌ఎస్ కేంద్ర కార్యాలయం ఈ ప్రాంతంలోని నాగపూర్‌లోనే ఉంది. బిజెపికి చెందిన గడ్కరీ, ఫడ్నవీస్ వంటి ప్రముఖ నేతలు ఇక్కడి వారే. సోయాబీన్, పత్తి పండించే రైతులకు పెట్టుబడి వ్యయం అధికంగా ఉండడం ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

మరట్వాడాలో.

కరువుతో విలవిలలాడుతున్న మరట్వాడా ప్రాంతంలోని ఎనిమిది జిల్లాలలో 46 శాసనసభ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ మరాఠాలు, ఓబీసీలతో పాటు ముస్లింలు కూడా ఎక్కువగానే నివసిస్తున్నారు. మరాఠాలు, ఓబీసీల మధ్య నెలకొన్న విభేదాలు ఈ ఎన్నికలలో ప్రభావం చూపే అవకాశం ఉంది. ఒకప్పుడు మరట్వాడా కాంగ్రెస్‌కు కంచుకోట. ఈ ప్రాంతం రాష్ట్రానికి నలుగురు ముఖ్యమంత్రులను అందించింది. మరట్వాడా యూనివర్సిటీకి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడంపై ఇక్కడ పెద్ద ఎత్తున నిరసనలు చెలరేగాయి. 1980వ దశకంలో శివసేన, బిజెపి పార్టీలు ఈ ప్రాంతంలో తమ ఉనికిని చాటుకున్నాయి. ఒబిసి కేటగిరీలో మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించాలంటూ గత సంవత్సరం ఇక్కడ ఆందోళన మొదలైంది. అయితే దీనిని వ్యతిరేకించే వారంతా సంఘటితమయ్యారు. గత శాసనసభ ఎన్నికలలో ఈ ప్రాంతంలో బిజెపి, అవిభక్త శివసేన కూటమి 28 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్, ఎన్‌సిపిలు చెరో 8 స్థానాలతో సంతృప్తి పడాల్సి వచ్చింది. లోక్‌సభ ఎన్నికలలో మాత్రం మొత్తం 8 స్థానాలలో ఎంవిఎకు 7 లభించాయి.

Spot Speed NEWS
T MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
రి.నెం. 100/2020
APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in